

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



ఇరాన్‌ను నాశనం చేసేయాలా?'.. ఐరాస వేదికగా ట్రంప్ సంచలన హెచ్చరిక

సంపుటి:-01, సంచిక:-119, గురువారం 24-09-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

రూ.5వేల కోట్ల విలువైన భూములను

గీతం పేరుతో కబ్జా చేస్తున్నారు.

చంద్రబాబు వచ్చాకే తాగునీటి సమస్య: వైఎస్ జగన్

- డిజిటల్ డైరీలో నమోదు నమోదు చేయండి
- గ్రేటర్ విశాఖపట్నం నేతలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు.
- దీనిలో పార్టీ సీనియర్ నేతలు బొత్స, కేకే రాజు, గుడివాడ అమర్నాథ్, సహా పలువురు నేతలు పాల్గొన్నారు.
- పార్టీ అభివృద్ధి, స్థానిక సమస్యలు సహా పలు అంశాలపై చర్చించారు.



తాడేపల్లి : గ్రేటర్ విశాఖపట్నం నేతలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు. దీనిలో పార్టీ సీనియర్ నేతలు బొత్స, కేకే రాజు, గుడివాడ అమర్నాథ్, సహా పలువురు నేతలు పాల్గొన్నారు. మిగతా 2లో

దేశంలో 1980 ఫోటో ట్రెండ్..

రాష్ట్రంలో 1980ల నాటి పరిస్థితులు



రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

పోరాడితో పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్

రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య


జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మిగతా 2లో

అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు..

కూటమి క్లీన్ స్వీప్ చేయాలి

ఉపాధ్యాయులపై దాడి చేసిన వారు పరారయ్యారు

- స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్న లోకేశ్
- ఎన్నికలు జరగవనే అపోహలు ఎవరికీ వద్దని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో పలువురు మంత్రులతో నిర్వహించిన ప్రత్యేక బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

బీజేపీలో కీలక మార్పులు..

ఏపీ, తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిలు



- బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది.
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా డాక్టర్ అరవింద్ భదౌరియాను, కో-ఇన్‌చార్జిగా శ్రీమతి వనతి శ్రీనివాసన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది.

బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా మిగతా 2లో

మైహోమ్ సహా పలు పారిశ్రామిక

సంస్థలకు ప్రోత్సాహకాలు

- 2027లోగా హంద్రీనీవా పనులు పూర్తవ్వాలి
- రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ఆరు జిల్లాల్లో ప్రాజెక్టు అమలు
- నిర్మలా సీతారామన్‌తో కలిసి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రిలయన్స్ ఏర్పాటు చేయనున్న అగ్రికల్చర్ స్కూల్‌కు కూడా అంకురార్పణ
- వరుస కార్యక్రమాలతో ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు బిజీ బిజీ



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, భారీ పెట్టుబడుల ఆకర్షణ, స్థానిక యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది.రాజధాని అమరావతి నిర్మాణంలో భూములిచ్చిన ఎల్‌పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలను సవరించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల స్థాపనకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. మిగతా 2లో

'కష్టంలో ఉన్న ప్రతీ ఒక్కరి వద్ద

జగన్ మనిషి ఉండాలి'




- స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుంచి ఎవరిని నిలబెట్టినా వారికి అందగా నిలవాలన్నారు.

కృష్ణా జిల్లా: స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

ఇరాన్‌ను నాశనం చేసేయాలా?'

- ఐరాస వేదికగా ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- ఒప్పందం లేకుంటే నాశనం చేస్తామంటూ వ్యాఖ్య
- ఎన్నికల తర్వాత డీల్ కుదురుతుందని అంచనా
- ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరి చేయాలని పిలుపు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా కీలక వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేసే అవకాశం మిగతా 2లో

'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

- 'సర్' వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'ఓటు చోరీ' రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య
- ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మిగతా 2లో

మొదటి విడతగా 24 వేల మంది

పేదలకు పట్టాల పంపిణి



- ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు.
- 24,042 మంది పేదవారిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలోఈ పట్టాలను పేదలకు అందిస్తామని పేర్కొన్నారు.
- విజయవాడ వాసులకు దసరా, దీపావళి పండగ ముందే వస్తుందని అన్నారు.

ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు. 24,042 మంది పేదవారిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఈ పట్టాలను పేదలకు మిగతా 2లో

తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- కృష్ణా జలాల విడుదలపై కర్ణాటక సీఎంకు థ్యాంక్స్ చెప్పిన సీఎం రేవంత్
- ది పారడైజ్' ప్రీమియర్ వేళ హీరో నాని విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- సీఎస్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం
- అక్టోబర్ జీతంతో మొదటి డీఏ చెల్లింపు
- ఉగాది సందర్భంగా రెండో డీఏ విడుదల
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు
- పీఆర్సీపై ఇంకా నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది.
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.
- ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు.



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటిదాన్ని అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనుంది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఊరట లభించనుంది.రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రెండు విడతల్లో ఉద్యోగులకు డీఏ ప్రయోజనం అందనుంది. అయితే డీఏలపై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఉద్యోగులు కోరుతున్న పీఆర్సీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.ఉద్యోగ సంఘాలు మిగతా 2లో

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

పసికందుల మరణాలు



- ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.
- ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు శిశువులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు శిశువులు మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు శిశువులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు శిశువులు మృతి చెందినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరినట్లు సమాచారం. మృతుల్లో దుబ్బగూడ, లింగాపూర్‌కు చెందిన శిశువులు ఉన్నట్లు తెలిసింది.ప్రమాదం అనంతరం పొగ పీల్చిన పలువురు శిశువులను మిగతా 2లో

ఇరాన్‌ను నాశనం చేసేయాలా?'

ఉందంటూ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో మంగళవారం ప్రసంగించిన ట్రంప్.. ఇరాన్‌కు రెండు మార్గాలే ఉన్నాయని అన్నారు. అమెరికాతో ఒప్పందం చేసుకుని దేశాన్ని తిరిగి నిర్మించుకోవడం లేదా మరిన్న సైనిక చర్యలను ఎదుర్కోవడమని పేర్కొన్నారు."నేను ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరగా నాశనం చేయాలా? వారికి మళ్లీ ప్రాణాలతో బయటపడే అవకాశం లేకుండా చేయాలా?" అని ట్రంప్ ప్రశ్నించారు. అయితే అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ కూడా అమెరికా ఎన్నికల ఫలితాల కోసం వేచి చూస్తోందని చెప్పారు.ఇరాన్‌కు అణ్వాయుధం దక్కకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడులు ఆపే వరకు, అణు కార్యక్రమాన్ని విడిచిపెట్టే వరకు, ఉగ్రవాదానికి మద్దతు నిలిపే వరకు ఆ దేశాన్ని పూర్తిగా ఆర్థికంగా ఒంటరిగా చేయాలని ఇతర దేశాలను కోరారు.ఇరాన్‌తో జరిగిన ఘర్షణల్లో తమ సైనిక చర్యలు ఆ దేశ నౌకాదళం, వైమానిక దళం, రాడార్ వ్యవస్థలు, క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే అమెరికా వద్ద ఆయుధాల కొరత లేదని చెప్పారు. కొత్తగా 18 ఆయుధాల తయారీ కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.గాజా యుద్ధంపైనా ట్రంప్ మాట్లాడారు. యుద్ధాన్ని ముగించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, బందీల విడుదలకు కృషి చేసిందని చెప్పారు. తన 20 పాయింట్ల గాజా శాంతి ప్రణాళికకు ఐరాస భద్రతా మండలి మద్దతు తెలిపిందని పేర్కొన్నారు.ఉక్రెయిన్-రష్యా యుద్ధంపైనా ట్రంప్ స్పందించారు. ఇరు దేశాల నేతలతో అమెరికా సన్నిహితంగా చర్చలు జరుపుతోందని.. ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా విమర్శలు చేసిన ట్రంప్.. కృత్రిమ మేధ నియంత్రణకు సంబంధించిన అంతర్జాతీయ ప్రయత్నాలను కూడా వ్యతిరేకించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సాక్షిగా ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమతో ఒప్పందానికి ఇకనైనా ముందుకు రాకపోతే ఇరాన్‌ను నాశనం చేస్తామని, నరకానికి పంపిస్తామని తేల్చిచెప్పారు. ట్రంప్ మంగళవారం ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశంలో 37 నిమిషాలపాటు ప్రసంగించారు. ఇరాన్‌పై మరిన్ని సైనిక చర్యలు ఉంటాయని స్పష్టంచేశారు. ఇరాన్‌తో ఏడు నెలలుగా సాగుతున్న యుద్ధాన్ని సమర్థించారు. ఇరాన్ అణ్వాయుధాలు సొంతం చేసుకోకుండా ఈ యుద్ధం నిరోధించిందని, పశ్చిమాసియాలో ఆధిపత్య శక్తిగా ఇరాన్ స్థానాన్ని అంతం చేసిందని పేర్కొన్నారు.

'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

ఎన్నికల సంఘం అధికారులు చేస్తున్నది తప్పని వ్యాఖ్యానిస్తూ.. 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం' అంటూ హెచ్చరించారు. 'ఓటు చోరీ' భారత ప్రజల పట్ల నేరమని, రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనని ఎక్స్‌లో పోస్టు చేశారు.ఓ వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. "ఎన్నికల సంఘానికి, ఎన్నికల అధికారులకు స్పష్టంగా చెబుతున్నా.. మీరు చేస్తున్నది తప్పు. ఇది దేశద్రోహం. సమయం వస్తుంది. మిమ్మల్ని పట్టుకుంటాం. తప్పించుకోలేరు" అని అందులో పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలకు కారణమైన వివాదం ఓ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మొదలైంది. పది నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలు అందులో ఉన్నట్లు తెలిపింది.అయితే ఈ కథనాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై అభిప్రాయాలు, సూచనలు మాత్రమే చేశారని.. అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయం నమోదు కాలేదని ఈసీ వర్గాలు తెలిపాయి.

మొదటి విడతగా 24 వేల మంది పేదలకు పట్టాల పంపిణీ

అందిస్తామని పేర్కొన్నారు. విజయవాడ వాసులకు దసరా, దీపావళి పండగ ముందే వస్తుందని అన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. లక్ష కోట్ల రూపాయల స్థలాన్ని పేదలకు పట్టాల రూపంలో అందిస్తున్నామని చెప్పారు.మొదటి విడతగా 24 వేల మందికి పట్టాలు ఇవ్వడం శుభపరిణామమని అన్నారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులు అందరిని పిలుస్తామని తెలిపారు. ఇంకా కొందరు లబ్ధిదారులు ఉన్నారని.. వారికి సెకండ్ ఫేజ్‌లో పట్టాలు అందిస్తామని ప్రకటించారు. 24 వేల కుటుంబాలకు లక్ష కోట్ల రూపాయిల అస్తికి పట్టాల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.పేదలకు పట్టాభిషేకం అనేది మంచి కార్యక్రమమని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అభివర్ణించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులుగా తాము కంటున్న కల ఇదని తెలిపారు. దీనిపై జిల్లా సమావేశాల్లో చర్చించామని చెప్పారు. అధికారులంతా కృషి చేసి పట్టాలు ఇవ్వడంలో సహకరించారని పేర్కొన్నారు. జాటిలమైన సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.అర్హులైన పేదలందరికి పట్టాలను అందజేస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా వెల్లడించారు. ఈ నెల 30వ తేదీన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ పట్టాల విషయంలో సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని వివరించారు. అర్హులైన ఏ ఒక్కరినీ వదలకుండా పరిశీలన చేసిన పట్టాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో పెట్టి ఆమోదింప చేసుకొని పట్టాలు ఇస్తున్నారని జిల్లా కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పసికందుల మరణాలు

అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు తరలించారు. తాజాగా ఒక శిశువు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందగా..మరో శిశువును మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఎస్ఎన్‌సీయూ వార్డులో షార్ట్‌సర్క్యూట్‌కు దారితీసిన పరిస్థితులు, అగ్నిప్రమాద సమయంలో భద్రతా ఏర్పాట్లు, అత్యవసర తరలింపు చర్యలపై అధికారులు పరిశీలన చేపడుతున్నారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డును పరిశీలించిన ఆమె.. ఐదుగురు పసికందుల మృతి అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఆరోపించారు.రిమ్స్‌లో గతేడాది 204 మంది, అంతకుముందు ఏడాది 174 మంది చిన్నారులు మృతి చెందినట్లు కవిత తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన స్థాయిలో వైద్యులు, నర్సులు, శానిటేషన్ సిబ్బంది లేరని, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపించారు. 150 ఏసీలు ఉన్నప్పటికీ మెకానిక్ లేకపోవడం, కేవలం ముగ్గురు ఎలక్ట్రీషియన్లు ఉండటం పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. ఆరోగ్యశ్రీ కింద సుమారు రూ.500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు.ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానని చెప్పిన ముఖ్యమంత్రి.. ఐదుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన పై స్వయంగా వచ్చి పరిస్థితులను పరిశీలించాలని కవిత డిమాండ్ చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి రిమ్స్‌కు వచ్చి వెళ్లడం తప్ప సమగ్ర సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.రిమ్స్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో శిశువులు, గర్భిణుల మరణాలు, వైద్య ఆరోగ్య సేవలపై తమ పార్టీ తరఫున ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర అధ్యయనం చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రికి నెల రోజుల సమయం ఇస్తున్నామని, ఈలోగా రిమ్స్ పెండింగ్ బిల్లులు చెల్లించడం తో పాటు ఆదివాసీ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలని డిమాండ్ చేశారు.

బీజేపీలో కీలక మార్పులు.. ఏపీ, తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిలు

డాక్టర్ అరవింద్ భదౌరియాను, కో-ఇన్‌చార్జిగా శ్రీమతి వనతి శ్రీనివాసన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జిగా సునీల్ బన్సల్‌ను, కో-ఇన్‌చార్జిలుగా అభయ్ పాటిల్, శ్రీమతి రేఖా శర్మలను నియమించింది. రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత కార్యకలాపాలను సమన్వయం చేయడం.. రాష్ట్ర నాయకత్వంతో కలిసి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ఇన్‌చార్జిల ప్రధాన బాధ్యతల్లో భాగంగా ఉంటుంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లాలకు బీజేపీ జిల్లా ఇన్‌చార్జిలను నియమించడంతో పాటు.. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో తాజా జాతీయ స్థాయి నియామకాలు వచ్చాయి.ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు బీజేపీ నాయకులకు ఇతర రాష్ట్రాల సంస్థాగత బాధ్యతలను పార్టీ అప్పగించింది. బీజేపీ ఏపీ నేత, మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరిని బీజేపీ ఒడిశా ఇన్‌చార్జిగా నియమించారు. తెలంగాణకు చెందిన డీకే అరుణను తమిళనాడు బీజేపీ కో-ఇన్‌చార్జిగా, డాక్టర్ కసమ్ వెంకటేశ్వర్లును కర్ణాటక బీజేపీ కో-ఇన్‌చార్జిగా నియమించారు. దీంతో తెలుగు రాష్ట్రాల నాయకులకు ఇతర రాష్ట్రాల్లో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యతలు కూడా దక్కాయి. ఈ నియామకాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ప్రకటించినట్లు సమాచారం. ఇక కొత్త జాతీయ బృందంలో తరుణ్ చుగ్‌కు కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.

'కష్టంలో ఉన్న ప్రతీ ఒక్కరి వద్ద జగన్ మనిషి ఉండాలి'

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుంచి ఎవరిని నిలబెట్టినా వారికి అండగా నిలవాలన్నారు. మనుషులను డబ్బుతో కొనలేరని, కష్టంలో ఉన్న ప్రతీ ఒక్కరి వద్ద జగన్ మనిషి ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతకై నిర్వహించిన వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో పేర్ని నాని మాట్లాడారు.'వంశీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పోలవరం కాలువ నుంచి రైతులకు నీరిచ్చేవాడు. రైతుల మోటార్ల మీద చెయ్యి వేసే దమ్ము కూడా ఎవరికీ ఉండేవి కాదు.మోటార్లు పీకేస్తున్నా మీ ఎమ్మెల్యే ఏం చేయలేకపోయాడు. వంశీ చంద్రబాబుకు లెటర్ రాసి మోటార్లు పీకేయకుండా అడ్డుకున్నాడు. చంద్రబాబు మాట్లాడితే కరెంట్ బిల్లులు తగ్గిస్తానంటాడు. కానీ బిల్లు పట్టుకుంటేనే షాక్ కొడుతుంది. సాగుకు నీరు ఇవ్వలేరు కానీ సారాయి మాత్రం ఏరులై పారిస్తున్నారుపోలవరం కాలువ కింద నీరు ఇవ్వలేరు కానీ కాల్వ గట్లను మాత్రం తవ్వేస్తున్నారు. వందల లారీలు తరలి పోతున్నాయి. ఈ మట్టిలో మంత్రి కొల్లు రవీంద్రకు వాటా ఎంత?, ఇంకా మీకు మిగిలింది రెండేళ్లే. నున్న పోలవరం కాలువ గట్టు మీద మట్టి దోచుకున్నోళ్ల మీద కేసులుండవా?, రోజులు లెక్కబెట్టండి. మీరు తిన్న ప్రతీ రూపాయి జనం కక్కిస్తారు. వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు జీతం తీసుకోవడానికే పనికొస్తాడు. రైతులకు ఎరువులు ఇచ్చే నాథుడు లేడు. రైతులను ఎరువుల ధరలు పెంచేసి దోచుకుంటున్నారు. చంద్రబాబు రెండేళ్లలో ఒక్క కౌలు రైతుకు డబ్బులు ఇచ్చాడా?, వైఎస్ జగన్ సెంటున్నర భూమి ఇస్తే చంద్రబాబు, లోకేష్ హేళనగా మాట్లాడారు. 30 లక్షల మంది సొంతింటి కలను జగన్ నెరవేర్చారు. 3 సెంట్లు ఇస్తానని చెప్పి మూడేళ్లైంది ఒక్కరికైనా ఇచ్చారా చంద్రబాబు. ఆరోగ్యశ్రీ కి ఈ ప్రభుత్వం డబ్బులివ్వడం లేదు.

తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

పీఆర్సీ అమలు కోసం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం డీఏలకే పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది. పీఆర్సీపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది.కృష్ణా జలాలను తెలంగాణ రాష్ట్రానికి విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అందుకు కర్ణాటక సీఎం శివకుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ప్రతిస్పందించారు. తెలంగాణ ప్రజల తరఫున కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణా జలాలను తెలంగాణకు విడుదల చేయాలన్న తన విజ్ఞప్తిని అంగీకరించినందుకు ఆయనకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఇది రెండు రాష్ట్రాల మధ్య స్నేహభావానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని చెప్పారు. కర్ణాటక, తెలంగాణ ప్రజల మధ్య ఉన్న సోదర భావానికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. దేశ ప్రజల మధ్య ప్రేమ, సోదరభావాన్ని చాటేలా కృష్ణా జలాల విడుదల నిర్ణయం తీసుకున్నారంటూ కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం రేవంత్ స్పందించారు. టాలీవుడ్ యంగ్ హీరో, నేచురల్ స్టార్ నాని నటించిన తాజా చిత్రం 'ది పారడైజ్' సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 23 రాత్రి హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి ప్రీమియర్ షోను వీక్షించేందుకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని నాని సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో సినిమా చూడటం తనకు ఎంతో ప్రత్యేకమైన భావోద్వేగమని, ప్రేక్షకుల కోసం సినిమాలు చేస్తామని, వారి మధ్య కూర్చొని ప్రత్యక్షంగా స్పందనను ఆస్వాదించడంలోనే ఒక నటుడిగా తనకు నిజమైన సంతృప్తి దక్కుతుందని 'ఎక్స్' (ట్విట్టర్)లో పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ పోలీసు యంత్రాంగాన్ని ట్యాగ్ చేస్తూ అనుమతి కోసం విజ్ఞప్తి చేశారు.నాని పోస్టుపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూనే భద్రతాపరమైన మార్గదర్శకాలను స్పష్టం చేశారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వంటి రద్దీ ప్రదేశంలో ప్రీమియర్ షోకు హాజరయ్యేందుకు అధికారిక నిబంధనలను పాటించాలని సూచించారు. భారీగా తరలివచ్చే అభిమానుల నియంత్రణ, శాంతిభద్రతలు, సాధారణ ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని హీరో నాని కి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమర్పించిన దరఖాస్తును పరిశీలించిన తర్వాత భద్రతా ఏర్పాట్లను అంచనా వేసి సంబంధిత పోలీసు బృందం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేస్తూ, ఈ ప్రక్రియ కోసం తెలంగాణ డీజీపీని సీఎం ట్యాగ్ చేశారు.రాష్ట్రంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవం, పౌరహక్కుల పరిరక్షణే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేవలం పథకాల కేటాయింపులతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, స్థిరమైన ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధించి సమాజంలో గుణాత్మక మార్పు వస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అణచివేతను, వివక్షను పూర్తిగా రూపుమాపేందుకు రాజకీయ విభేధాలను పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా వెంటనే విడుదల చేసేందుకు 'గ్రీన్ చానల్' ద్వారా నిధులు కేటాయించాలని, సకాలంలో ఆర్థిక సహాయం, పునరావాసం దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం-1989 అమలు తీరుతెన్నులపై ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ కీలకమైన సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతోపాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చివరిసారిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించకపోవడం శోచనీయమని అన్నారు.

మైహోమ్ సహా పలు పారిశ్రామిక సంస్థలకు ప్రోత్సాహకాలు

ముఖ్యంగా శ్రీసిటీలో క్యాటర్‌పిల్లర్ గ్రీన్‌ఫీల్డ్ ఫెసిలిటీ, సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో పలు పరిశ్రమలకు భూ కేటాయింపులకు పచ్చజెండా ఊపిన కేబినెట్.. పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఏర్పాటవుతున్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రతిష్టాత్మక గ్రీన్‌ఫీల్డ్ సిమెంట్ యూనిట్‌కు భారీ ప్రోత్సాహకాలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పారిశ్రామిక దిగ్గజమైన మై హోమ్ గ్రూప్ పల్నాడు రీజియన్‌లో ఏర్పాటు చేయనున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ రాష్ట్ర మౌలిక రంగానికి కీలక ఊతంగా నిలవనుంది. సున్నపురాయి నిల్వలు పుష్కలంగా ఉన్న దాచేపల్లి ప్రాంతంలో అత్యాధునిక హరిత సాంకేతిక పరిజ్ఞానంతో, పర్యావరణహిత ప్రమాణాలకు అనుగుణంగా ఈ గ్రీన్ సిమెంట్ తయారీ యూనిట్‌ను మై హోమ్ సంస్థ నిర్మించనుంది. ప్రభుత్వం అందించే ప్రత్యేక రాయితీలు, మౌలిక సదుపాయాల సహకారంతో రాబోయే ఈ భారీ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో రూ. వేల కోట్ల పెట్టుబడులు కేంద్రీకృతం కావడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ సరికొత్త పుంతలు తొక్కనుంది.ఈ పరిశ్రమ స్థాపన ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్, ప్లాంట్ ఆపరేషన్స్ విభాగాల్లో నైపుణ్యం కలిగిన నిరుద్యోగులకు నేరుగా ఉద్యోగాలు దక్కడంతో పాటు రవాణా, లాజిస్టిక్స్, మైనింగ్, అనుబంధ చిన్న తరహా పరిశ్రమల రంగాల్లో వేలాది కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుంది. పల్నాడు ప్రాంతం నుంచి సిమెంట్ ఉత్పత్తులను రాజధాని అమరావతి నిర్మాణ అవసరాలకు, రాష్ట్రంలోని ఇతర భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వేగంగా రవాణా చేసేలా పక్కా ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.రాష్ట్ర విభజన తర్వాత మందగించిన పారిశ్రామిక వేగాన్ని తిరిగి పరుగులు పెట్టించాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఇలాంటి భారీ సంస్థలకు ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. ఒకవైపు అమరావతి అభివృద్ధికి కట్టుబడుతూ రైతులకు భరోసా ఇవ్వడం, మరోవైపు రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో మై హోమ్, క్యాటర్‌పిల్లర్ వంటి బడా సంస్థలకు రెడ్ కార్పెట్ పరచడం ద్వారా కూటమి ప్రభుత్వం స్పష్టమైన పారిశ్రామిక ఎజెండాతో ముందుకు సాగుతోందన్న సంకేతాలు పంపింది.హంద్రీనీవా సుజల స్రవంతి పనులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. 2027లోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు(బుధవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హంద్రీనీవా సుజల స్రవంతి, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సీఎం అడిగారు. హంద్రీనీవా సుజల స్రవంతిఫేజ్-I పనుల పురోగతి, శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ, పనుల పూర్తిపై ఆరా తీశారు.ఎచీూా ఫేజ్--Iలో మిగిలిన పనులకు రూ.1,323.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను 2027 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి మండిపల్లికి స్పష్టం చేశారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని ఎచీూా మెయిన్ కెనాల్‌కు సంబంధించి 490 - 535 కిలో మీటర్ల వరకు సుమారు రూ.350 కోట్ల విలువైన పనులు కూడా సమగ్రంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.పనులు పూర్తయితే ఎచీూా ద్వారా తాగునీరు, సాగునీటి అవసరాలు తీరడంతో పాటు సుమారు 25 వేల ఎకరాల ఖాళీ చెరువులను నింపి ప్రజలకు నీటి భరోసా కల్పించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి మండిపల్లి తెలిపారు. శ్రీనివాసపురం, అడవిపల్లి రిజర్వాయర్లను ఎచీూా కెనాల్‌తో అనుసంధానం చేసి, మార్గమధ్యంలోని చెరువులను నింపేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎచీూా పనులకు ప్రాధాన్యమిస్తూ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

స్థానిక ఎన్నికలపై సీఎం దిశానిర్దేశం

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు బాగా పడుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. పంటలు వేసేందుకు రైతులను ప్రోత్సహించాలని.. వారికి అవసరమైన విత్తనాలు ఇవ్వాలని ఆదేశించారు. మదనపల్లిలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను అక్టోబర్ రెండవ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు ఈ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకుని రావాలని.. మూడు పార్టీల మధ్య ఐక్యత ఉండాలని సూచించారు. తొలిదశలో మున్సిపాలిటీలు, రెండో దశలో జెడ్పీటీసీ ఎన్నికలు, మూడో దశలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడులు, శాప్ కార్యాలయంపై దాడులు చేసింది ఒకరే అని.. ఎక్కడికి వెళ్లినా 100 మంది రౌడీషీటర్లను వెంటేసుకుని వెళ్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ బెంగళూరులో కూర్చొని రౌడీ షీటర్లను, క్రిమినల్స్‌ను పంపి నేరాలు చేయిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల ముసుగులో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే పరిహారం వసూలు చేసే విధంగా చట్టం తీసుకురావాలని డీజీపీకి సీఎం చంద్రబాబు సూచించారు.దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న రాయలసీమ రూపురేఖలను మార్చే బృహత్తర ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది.

రూ.5వేల కోట్ల విలువైన భూములను గీతం పేరుతో కబ్జా చేస్తున్నారు.

పార్టీ అభివృద్ధి, స్థానిక సమస్యలు సహా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ విశాఖపట్నంలో మొట్టమొదటిసారిగా తాగడానికి నీళ్లు లేని పరిస్థితి వచ్చిందని, ఇంతవరకు ఎప్పుడూ లేని విధంగా విశాఖలో మూడు రోజులకు ఒకసారి తాగునీరు ఇచ్చే పరిస్థితి వచ్చిందని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాతే విశాఖలో ఈ పరిస్థితి కనిపిస్తోందన్నారు. పోలవరం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉంటే విశాఖతో పాటు ఉత్తరాంధ్రకు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వగలమన్నారు. ఒకవైపు పోలవరంలో ఎత్తు తగ్గించి, 75 టీఎంసీల వరకు అదనపు నిల్వ సామర్థ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. మరోవైపు విశాఖలో మూడు రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చే పరిస్థితి తీసుకొచ్చారని జగన్ పేర్కొన్నారు. విశాఖ భూముల విషయమై మాట్లాడుతూ రూపాయికి చాక్లెట్ వస్తుందో లేదో తెలియదు కానీ, విశాఖపట్నంలో మాత్రం 99 పైసలకు చంద్రబాబు తనకు కావాల్సిన వాళ్లకు భూములు ఇస్తున్నారు. రూ.5వేల కోట్ల విలువైన భూములను గీతం పేరుతో కబ్జా చేస్తున్నారు. విశాఖలో అత్యంత విలువైన భూములను తమకు నచ్చినవారికి ఇచ్చేసే స్థాయికి ఈ ప్రభుత్వం వెళ్లిపోయిందన్నారు. తమ హయాంలో విశాఖ అభివృద్ధి గురించి జగన్ మాట్లాడుతూ మా ప్రభుత్వ హయాంలో విశాఖపట్నంలో లక్షా 30 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లు మంజూరు చేశాం. కేజీహెచ్‌ను అభివృద్ధి చేశాం. ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేశాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మూలపేట పోర్టు వరకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి పునాదులు వేశాం. గూగుల్, అదానీ డేటా సెంటర్ వరకు ఉత్తరాంధ్రలో పెట్టుబడులు వచ్చేలా ముందుకు తీసుకెళ్లాం. ఉత్తరాంధ్రలో ఎక్కడ చూసినా మా ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కనిపించిందన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారానికి కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను తీసుకొచ్చాం. ఉద్దానం కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా హిరమండలం నుంచి సర్ఫేస్ వాటర్‌ను తీసుకొచ్చామన్నారు. రూ.600 కోట్లకు పైగా ఖర్చు చేసి ఉద్దానం వరకు నీళ్లు తీసుకొచ్చామని, ట్రైబల్ యూనివర్సిటీ, ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీలను తీసుకొచ్చామని పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మెడికల్ కాలేజీలు, నాడు--నేడు పనులతో ఉత్తరాంధ్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లామని అన్నారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో గంజాయితో పాటు మద్యం అందుబాటులోకి వచ్చిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతి వీధి చివర, గుడి పక్కన, బడి పక్కన కూడా గంజాయి, మద్యం అందుబాటులోకి వచ్చాయి. మా హయాంలో గ్రామస్థాయిలో మహిళా పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి వ్యవహారాలు కనిపిస్తే వెంటనే రిపోర్టింగ్ జరిగే వ్యవస్థను ఏర్పాటు చేశాం. గంజాయి, మద్యం వంటి వాటిని అరికట్టే పరిస్థితి నుంచి ఇప్పుడు వాటిని ప్రోత్సహించే స్థాయికి తీసుకెళ్లారన్నారు. మా హయాంలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో మహిళా పోలీస్‌ను అందుబాటులో ఉంచాం. దిశ యాప్‌ను తీసుకొచ్చాం. మహిళకు సమస్య వస్తే ఫోన్ చేసినా, ఫోన్ షేక్ చేసినా వెంటనే పోలీసులు అందుబాటులోకి వచ్చే వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఇప్పుడు ఆ వ్యవస్థ మొత్తం రివర్స్ గేర్‌లోకి వెళ్లిపోయిందని జగన్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిని అరెస్టులు చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలతో వేధిస్తున్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారు. మా హయాంలో మేము ఏ రోజు పోలీసుల మీద ఆధారపడి రాజకీయాలు చేయలేదు. ఎన్నికలు గెలవడానికి పోలీసులను ఉపయోగించలేదు.

అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు.. కూటమి క్లీన్ స్వీప్ చేయాలి

అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు జరుగుతాయని... ఎన్నికలు జరగవనే ఎలాంటి అపోహలు ఎవరికీ వద్దని ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు ఆయన స్పష్టతనిచ్చారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా వేగంగా పరిష్కరించుకుని, అన్ని స్థానాల్లో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక పోరులో కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు సన్నద్ధం కావాలని, సీట్ల అంశంపై కూటమి సమన్వయ కమిటీ, అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుంటాయని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాలు ఒక్కొక్కటిగా ఆధారాలతో బయటకు వస్తుండటంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకు 'గొడ్డలి పార్టీ' నిరుద్యోగులకు ఎంతో మేలు చేసిన మెగా డీఎస్సీపై నిందలు వేస్తోందని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ శాప్ కార్యాలయం వద్ద క్రీడా కోటా ఉపాధ్యాయులపై గూండాలతో దాడులు చేయించి మీసాలు మెలేసిన వారు, పోలీసులు చట్టప్రకారం కేసులు నమోదు చేయగానే పరారయ్యారని ఎద్దేవా చేశారు. గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటం శుభపరిణామమని వ్యాఖ్యానించిన మంత్రి లోకేశ్... వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. జలాశయాలను పూర్తిస్థాయిలో నింపుకోవడానికి ఈ వర్షాలు ఎంతో అనుకూలిస్తాయని పేర్కొన్నారు.తమ దగ్గర రెడ్ బుక్ ఉందని, ఎవర్నీ వదిలిపెట్టమని మంత్రి నారా లోకేశ్ వార్నింగ్ ఇచ్చారు. అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటించిన ఆయన వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకపోయినా డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ వైసీపీ నేతలు నిరసన చేపట్టడంపై లోకేశ్ స్పందించారు. టీచర్లపై దాడులు, బూతులే వైసీపీ నేతల సంస్కారమా అని ప్రశ్నించారు. టీచర్ల జోలికి వస్తే ఊరుకునేదని, జగన్ జాగ్రత్తగా ఉండాలని వార్నింగ్ ఇచ్చింది. టీచర్లపై దాడులు చేస్తారా?, కోడి గుడ్డులు వేస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో తగ్గేదేలే లేదన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబంలోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. మన రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, మనలో కసి పెరగాలని కూటమి కార్యకర్తలకు నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు.గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

దేశంలో 1980 ఫోటో ట్రెండ్.. రాష్ట్రంలో 1980ల నాటి పరిస్థితులు

“పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప” అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు.రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ప్రస్తుతం సోషల్ మీడియాలో 1980 నాటి ట్రెండ్ నడుస్తుంటే రాష్ట్రంలో 1980 నాటి పరిస్థితులు నడుస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ రోజు (బుధవారం) తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితులు ఎల్‌నినో ప్రభావంతో కాదని ఎల్ కాంగో ప్రభావంతోనని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేటీఆర్ వ్యంగ్యంగా మాట్లాడారు.తెలంగాణలో కరెంట్ సంక్షోభం తలెత్తిందని బీఆర్ఎస్ గతంలోనే కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని చెప్పిందని ప్రస్తుతం రాష్ట్రంలో అవే పరిస్థితులు నడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ వస్తే చీకటిరాజ్యమేనని గతంలోనే చెప్పామని ఇప్పుడు అదే నిజమైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ 6 గంటలకు మించి కరెంటు లేదని వారం రోజులుగా పవర్ లెస్‌గా ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల బొగ్గు నిల్వలు ఉంటే ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలి. 4 వేల మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చెయ్యాల్సిన రాష్ట్రంలో 400 మెగా వాట్స్ ఉత్పత్తి చేస్తున్నారు. నాణ్యత లేని బొగ్గుతో రాష్ట్రానికి 2,900 కోట్ల నష్టం సీఎం బావమరిది సృజనాత్మక లీలలతో సింగరేణికి నష్టాలు సీఎం రేవంత్ మెస్సి తో ఫుట్ బాల్ ఆడలేదు.... సింగరేణి సంస్థతో ఫుట్ బాల్ ఆడారు. అని కేటీఆర్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారుకరెంట్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారని నీళు లేక హైడల్ పవర్ ఉత్పత్తి ఆగిపోయిందని తెలిపారు. త్వరలోనే తెలంగాణలోని అన్ని పవర్ ప్లాంట్లు సందర్శిస్తామని ఆరు బృందాలుగా వెళ్లి నిజానిజాలు తెలుసుకుంటామన్నారు. కరెంటు ఉత్పత్తి కేంద్రాల్లో నిజాలు నిగ్గుదేల్చడానికే ఆరు బృందాలుగా వెళ్లి అన్ని పవర్‌ప్లాంట్లను సందర్శిస్తామని కేటీఆర్ అన్నారు.

నేడు ఘనంగా శ్రీ శ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం

అర్ధరాత్రి నుంచే విద్యుత్ దీపాలతో

అలంకరణ ప్రత్యేక పూజలు..

కులమతాలకు అతీతంగా వేడుకలు







పెద్దకడబూరు సెప్టెంబర్24(విజన్ పక్షం): మండల కేంద్రమైన పెద్దకడుబూరు, కంబలదిన్నే గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహెరీత్సవం కుల మతాలకోసం జరుపుకోవడం జరిగిందని బడేసాబ్,హుస్సేన్ సాబ్ బుధవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ దస్తగిరి స్వామి ఉరుసు మహటరీత్స వమును గ్రామ పెద్దలు,హిందూ ముస్లిం సోదరులు కలిసి కట్టుగా ఒకేరోజు పండుగ వాతావరణం జరుపుకోవడం చాలా సంతోషక రమైన విషయమని తెలియ జేశారు.పండుగ సందర్భంగా గ్రామమంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగిందని గ్రామంలోని దస్తగిరి స్వామి భక్తులు కుల మతాలకు అతీతంగా నిర్వహించడం చాలా సంతోషకరమని గ్రామ మత పెద్దలు తెలిపారు. అదేవిధంగా రంగురంగుల విద్యుత్ దీపాలు భక్తులకు ఎంతగానో ఆకర్షింప చేశాయిని ఈ పండుగ కు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ వచ్చి వారి ఉరుసు మహోత్సవమును నిర్వహించుకున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం కులమతాలకు అతీతంగా జరపడం జరుగుతుందని గ్రామ ప్రజలు తెలియజేశారు.ఉరుసు కార్యక్రమంలో ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిర్వహించిన స్థానిక ఎస్ఐ మారుతి, పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో హుస్సేన్,మాబు,చిన్న భాష,పెద్ద భాష, ముస్లిం మత సోదరులు,ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో చెత్తపై కొత్త పద్ధతి.. బిన్‌లో తడి, బ్యాగ్‌లో పొడి!

ఎంపీడీవో కె. విశ్వమోహన్ పర్యవేక్షణలో

బిన్--బ్యాగ్ సిస్టమ్‌పై అవగాహన.. చెత్తతో

సంపద సృష్టించాలన్న అధికారుల ఆదేశాలు





తుగ్గలి, సెప్టెంబర్24(విజన్ పక్షం): తడి చెత్త ఒకవైపు.. పొడి చెత్త మరోవైపు.. చెత్తను వేరు చేస్తే ఇంటికే ఉపయోగపడే సరుకులు! తుగ్గలి మండలంలో చెత్త నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎంపీడీవో కె. విశ్వమోహన్ పర్యవేక్షణలో బుధవారం మండల పరిధిలోని గిరిగెట్ల, రామలింగాయపల్లి గ్రామాల్లో బిన్--బ్యాగ్ సిస్టమ్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇంట్లోని తడి చెత్తను బిన్ (డబ్బా)లో ప్రతిరోజూ వేసి, ఉదయం వేళ వీధుల్లోకి వచ్చే క్లాప్ మిత్రలకు అందజేయాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్, ఇనుము, పేపర్లు, అట్టలు, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు తదితర పొడి చెత్తను ప్రత్యేక బ్యాగ్‌లో వేసి స్వచ్ఛ రథం వచ్చినప్పుడు సిబ్బందికి అందజేయాలని తెలిపారు. పొడి చెత్తను అందించినప్పుడు దాని విలువకు సమానమైన చిన్నపాటి ఇంటి అవసరాల సరుకులను పొందవచ్చని ప్రజలకు వివరించారు. చెత్తను రోడ్లపై పడేయకుండా ఇంటివద్దే తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని అధికారులు కోరారు.

చెత్త నుంచి సంపద.. వర్మీ కంపోస్టే లక్ష్యం!

అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. పేడ, తడి చెత్తను వినియోగించి వర్మీ కంపోస్టు తయారు చేయాలని ఎంపీడీవో కె. విశ్వమోహన్ సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో వారం రోజుల్లోగా వర్మీ కంపోస్టు ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పీడీవోలను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి, చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కె. విశ్వమోహన్ సూచించారు. ఈ అవగాహన, పరిశీలన కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, పీడీవోలు కార్తీక్, శివ పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండగా ఏఐటీయూసీ పోరాడుతుంది

ఆటో కార్మికుల సమస్యలపై

ఐక్యంగా పోరాడుదాం:ఏఐటీయ


జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్

పిలుపు



కుత్బుల్లాపూర్ జోన్-షాపూర్ నగర్,సెప్టెంబర్24(విజన్ పక్షం):కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తా నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తీసుకువెళ్లే ఆటో డ్రైవర్లు ఏఐటీయూసీ సంఘంలో సభ్యులుగా చేరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర్ వారందరికీ సభ్యత్వాలు ఇచ్చి ఏఐటీయూసీ సంఘంలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మహేశ్వర్ మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిలబడి కార్మిక హక్కులు కాపాడడానికి వందేళ్ల క్రితమే ఆవిర్భవించి అన్నారు.నేటికీ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా అవతరించి కార్మికుల రక్షణకు వారి హక్కులను కాపాడేందుకు కృషి చేస్తుందన్నారు.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని ప్రాంతాలలో విస్తరించబడిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. సభ్యత్వం పొందిన డ్రైవర్లు మాట్లాడుతూ ఈ సంఘంలో మేము భాగమై సభ్యత్వం తీసుకోవడం చాలా గర్వాంగా ఉందన్నారు.ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వాటిని సాధించుకునేంతవరకు ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉద్యమించాలని దానికి సిపిఐ మరియు ఏఐటీయుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి జిల్లా నాయకులు నర్సింహులు,సిపిఐ నాయకులు రాములుబాబు పాల్గొని ఆటో డ్రైవర్లకు ఏ కష్టం వచ్చినా వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఆటో డ్రైవర్లు ఖలీల్ అఖిల్ అహ్మద్,బాబర్ రాములు,నరసింహ లు ఏఐటీయుసిలో చేరినవాళ్ళలో ఉన్నారు.

గణనాథుడికి ఘనంగా వీడ్కోలు



కుత్బుల్లాపూర్ జోన్, బౌరంపేట,సెప్టెంబర్24(విజన్ పక్షం): గణపతి నవరాత్రులను పురస్కరించుకుని భక్తులతో పూజలందుకున్న గణనాథుడికి దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేటలో "అగ్లీ బార్ జల్దీ ఆనా"అంటూ ఘనంగా గణనాథుడునికి వీడ్కోలు పలికారు.హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భౌరంపేట్ బొడ్రాయి వద్ద నిర్వహించిన గణనాథుడికి ఘన వీడ్కోలు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై గణపయ్య పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విఘ్నాధిపతి ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామివారికి ఘన వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సరుగారి ధర్మారెడ్డి,స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణేషుడిని దర్శించుకున్న కేటీఆర్





ప్రసిద్ధ బాలాపూర్ గణనాథుడిని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యేలు,సుధీర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి బుధవారం మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. బాలాపూర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్లెం నిరంజన్ రెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలాపూర్ మహా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఆయనను తీర్థప్రసాదాలతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని త్వరలోనే కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





కుత్బుల్లాపూర్ జోన్,సెప్టెంబర్24(విజన్ పక్షం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీజేపీఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రావుల సాయికృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా బ్లడ్ బ్యాంక్ క్యాంపు ఏర్పాటు చేసి రక్తదానం చెయ్యండి ప్రాణాల్ని కాపాడంటూ ను కోరారు. అనంతరం నిజాంపేట,బాచుపల్లి పరిధిలోని పలు వినాయక మండపాలను ఓబీసీ జిల్లా అధ్యక్షులు జె.కె శేఖర్ యాదవ్,బాచుపల్లి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, బీజేపీఎం నాయకులు రావుల పృథ్వి ,హార్దిక్ యాదవ,భరత్ కుమార్ గారూ తదితర నాయకులు పాల్గొన్నారు.

చెందిప్ప గేట్ హనుమాన్ ఆలయం పరిసరాల్లో రసాయన పౌడర్



శంకర్పల్లి, సెప్టెంబర్ 23(విజన్ పక్షం): చెందిప్ప గేట్ హనుమాన్ ఆలయం పరిసర ప్రాంతాల్లో గుర్తుతెలియని రసాయన పౌడర్‌ను వేస్తున్నారనే ఆరోపణలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రసాయన పదార్థాలను జంతువులు, పక్షులు పొరపాటున ఆహారంగా భావించి తింటే వాటి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆలయ పరిసరాలు కావడంతో భక్తులు, ప్రజలు, పశువులు, పక్షులు తరచుగా సంచరిస్తుంటారని, ఇలాంటి పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అసలు ఆ పౌడర్ ఏమిటి? దానిలో ఏ రసాయనాలు ఉన్నాయి? ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? అనే విషయాలపై సంబంధిత అధికారులు పరిశీలించి, అవసరమైతే నమూనాలను సేకరించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.జంతువులు, పక్షులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రసాయన పదార్థాలను తొలగించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పొద్దుటూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అర్హులైన పేద కుటుంబాలకు కార్డులు అందజేసిన సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా

ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

బొల్లరం వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



శంకర్ పల్లి సెప్టెంబర్ 23(విజన్ పక్షం) : శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా ఆధ్వర్యంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్తో పాటు గ్రామ పాలకవర్గం, నాయకులు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేద కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తోందన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జైశ్రీ, సెక్రటరీ శ్రీనివాస్,ఉపసర్పంచ్ కావేలి గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్, నట్టల అనితరమేష్, శ్వేతవినోద్, ప్రశాంత్, మాధవ్, సింహం రాజు, సునీత శ్రీనివాస్, రమాదేవి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల మహాసభను విజయవంతం చేయండి

డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ

ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ఇన్చార్జి..




జగిత్యాల 23,సెప్టెంబర్ (విజన్ పక్షం): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్ నూతన కమిటీల నిర్మాణం మరియు అక్టోబర్ 6న జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ ప్రతినిధుల సభ విజయవంతం చేయడంలో భాగంగా నేడు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థులతో సమావేశం నిర్వహించి కమిటీ వేయడం జరిగింది..

అధ్యక్షులుగా హర్షవర్ధన్ మాదిగ
అధికార ప్రతినిధిగా బాలే విగ్నేష్ మాదిగ
ప్రధాన కార్యదర్శి గుడిసెల యశ్వంత్ మాదిగ
ఉపాధ్యక్షులు నీలం శివకుమార్ మాదిగ
కార్యవర్గ సభ్యులుగా తిరుపతి విష్ణువర్ధన్ మాదిగ..
తదితరులను ఎన్నుకోవడం జరిగింది..
ఈ కార్యక్రమంలో మీఖీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఇంచార్జి చెంచల నవీన్ మాదిగ.
మీఖీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ధూమాల గంగారం మాదిగ
ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు
భువనగిరి కిషన్ మాదిగ
మీఖీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కనకం గంగ నరేష్ మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది..

చిలుకూరు హోమియో ఆసుపత్రిలో ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

"ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" -- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





చిలుకూరు, సెప్టెంబర్ 23 (విజన్ పక్షం): చిలుకూరులోని హోమియో ఆసుపత్రి ప్రాంగణంలో "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" అనే నినాదంతో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్య విధానం, దాని ప్రయోజనాలు, ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంయుక్త రాణి, ఫార్మసిస్ట్ జె. శ్రీనివాస్ గౌడ్, యోగా ఇన్స్ట్రక్టర్ మహేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సాయిబాబా, కౌన్సిలర్ శిరీష, కౌన్సిలర్ జగపతి, యూత్ ప్రెసిడెంట్ వెంకట్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఎాచీవీలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజల్లో సంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.

మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. పూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పర(బ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనవడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%౅% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%౅% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.


జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దానుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.

తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్పర్శలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్పర్శలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు

పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్ట్‌లు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపొయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే



మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

నిమ్మరసం..

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

సోంపు గింజలు..

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

చల్లని పాలు..

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇంట్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

ఇలా తీసుకోవాలి..

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

రోగ నిరోధక శక్తికి..

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

శిరోజాలు, ముఖానికి..

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.